
# కరీంనగర్ సూర్య



పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 05 మార్చి 2024 | 10పేజీలు


## మంత్రి పొన్నంకు మహా శివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేత

**సూర్య, వేములవాడ**



(వివరాలు 2లో)



# రైతు వేదికలు నిరుపయోగం

- కానరాని రైతు సదస్సులు.. సమావేశాలు
- నిర్వహణ లేక అధ్వానస్థితికి

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో పంట సాగులో అధునాతన పద్ధతులను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేసే ఉద్దేశంతో నెలకొల్పిన రైతు వేదికలు వృథాగా మారాయి. అన్నదాతలకు అవగాహన కల్పించడం, రైతులంతా ఒకేచోట సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా గత బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం రైతు వేదికలను నిర్మించింది. ఆలోచన మంచిదే అయినా ఆచరణలో శున్యంగా కనిపిస్తోంది. వ్యవసాయ శాఖ అధికారులు క్రమం తప్పకుండా రైతులతో సమావేశాలు నిర్వహించక పోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. లక్షలు వెచ్చించి నిర్మించిన వేదికలు ఏ మాత్రం ప్రయోజనకరంగా లేవు. పంటల సాగు, వాతావరణ పరిస్థితులపై అవగాహన, శిక్షణ (మిగతా 2లో)

## పేద ప్రజల కళ్ళలో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

- -సెస్ లో అవినీతికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలి
- -రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి ఎక్కడ ఆగదు
- - గృహ జ్యోతి కార్యక్రమం ప్రారంభించిన విప్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



పేద ప్రజల కళ్ళలో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని సెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గృహజ్యోతి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమానికిముఖ్య అతిధిగా హాజరై,పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు.ప్రజల ఆశీర్వాదంతో అధికారంలో రాగానే పేదల సంక్షేమం కొరకు, ఇప్పటికే పలు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి తొలి సంతకం ఉచిత కరెంటు పైనే చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు బడుగు బలహీన వర్గాల (మిగతా 2లో)

## తక్కలపల్లిలో ... వ్యక్తి దారుణ హత్య

**సూర్య మల్యాల**



మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలోపట్టపగలే యువకుడి దారుణ హత్య ఘటన గ్రామంలో కలకలం రేపింది. ప్రేమ వ్యవహారంలో ఘర్షణ కారణంగా ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారంపెగడపల్లి గ్రామానికి చెందిన మహేష్ అనే యువకుడు తాను ప్రేమించిన యువతి కోసం తక్కలపల్లి గ్రామంలోని ఆమె ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో అతడిపై యువతి కుటుంబ సభ్యులు ముందుగా మహేష్ తో వాగ్వాదానికి దిగారు. అనంతరం ఆ గొడవ కాస్త తీవ్ర ఘర్షణకు దారి తీసింది. దీంతో మహేష్ కత్తితో యువతి తల్లి, అమ్మమ్మ తాతపై దాడికి దిగాడు. అయితే, కుటుంబ సభ్యులంతా ముకుమ్మడిగా మహేష్ పై దాడి చేయడంతో మృతి చెందినట్లు తెలుస్తుంది. యువతి బంధువులలో కొందరు మహేష్‌పై రాయితో తలపై మొదడంతో తల పగిలి తీవ్ర రక్తస్రావమై అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రేమ వ్యవహారంతో హత్య జరిగిందా లేదా పాత కక్షలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో కేసు విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థుల ప్రకటన

- -కరీంనగర్ అభ్యర్థిగా బి.వినోద్ కుమార్
- -పెద్దపల్లి నుండి కొప్పుల ఈశ్వర్





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థులను ఆ పార్టీ అధినేత కె.చంద్రశేఖర్‌రావు సోమవారం ప్రకటించారు. అందులో భాగంగా కరీంనగర్ నియోజకవర్గం అభ్యర్థిగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి స్థానానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్లను కేసిఆర్ ప్రకటించారు.

## కట్టుకున్నవాడే కాలయముడై..

### భార్యను హత్య చేసిన భర్త

**సూర్య-పెద్దపల్లి రూరల్**

కట్టుకున్నవాడే కాలయముడై కాటికి సాగనంపాడు. మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన కలవెన కౌసల్య(45)ను భర్త కొమురయ్య గొడ్డలితో నరికి హత్యచేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. సంఘటన స్థలానికి డిసిపి చేతన, ఏసీపీ కృష్ణ, సిఐ. కృష్ణ ఎస్సై స్వామిలు చేరుకొని హత్య ఘటనపై అరాతీశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొమురయ్య గోదావరిఖనిలో సింగరేణి ఉద్యోగం చేస్తున్నాడు. స్వగ్రామం రంగాపూర్‌కు ఇల్లు బదలాయింపు విషయంలో గొడవలు జరిగినట్లు అనుమానిస్తున్నారు. కుటుంబ కలహాలు హత్యకు కారణమని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. హత్య చేసిన కొమురయ్య పరారయ్యాడు. కేసు నమోదు చేసి నిందితుని కోసం దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# రైతు వేదికలు నిరుపయోగం

(మొదటి పేజీ తరువాయి)

కల్పించడంలో రైతు వేదికలను ఉపయోగించడమే మరిచిపోయారు. ఆధునిక విధానాల అమలుపై నేటి వరకు ఒక్క ప్రదర్శన కూడా ఏర్పాటు చేయలేదు. ప్రతీ ఐదు వేల ఎకరాలకు ఒక క్లస్టరు ఏర్పాటు చేసి, ఇందుకు అనుగుణంగా వేదికలను నిర్మించింది. వీణవంక మండల కేంద్రంతో పాటు వల్భాపూర్, రెడ్డిపల్లి, జంగంపల్లి, చల్లూరు లోని ప్రతీ రైతు వేదికకు ఎన్ఆర్‌జీఎస్ కింద రూ.12 లక్షలు, గత రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు కేటాయించింది. కొన్ని రైతు వేదికల్లో సమావేశాలు జరుగుతున్నా చాలా చోట్ల గ్రామానికి దూరంగా నిర్మించడం, నిర్వహణ ఖర్చులు సరిగా రాకపోవడంతో రైతులు వెళ్లడానికి ఇష్ట పడటం లేదు.

**రైతు వేదికలో జరగాల్సినవి....**

ప్రతి వారంలో రైతులతో సమావేశం నిర్వహించి శాస్త్రవేత్తల సలహాలు, సాగు పద్ధతులు, మెలకువలు, పలు పంటలు తెగుళ్ల బారిన పడకుండా చర్యలు తీసుకోవడంపై వివరించాలి. రైతులకు ప్రభుత్వం అందించే పథకాలు గురించి వ్యవసాయ అధికారులు వివరించాలి. సమావేశాలు జరగనప్పుడు వీటి గురించే వివరించే వారు లేరు. రైతులు ఎక్కడ దొరికితే అక్కడ ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టి సమావేశాలు నిర్వహిస్తు అధికారులు కాలం వెల్లదీస్తున్నారు.

**- నిర్వహణ ఖర్చులు రాక నిర్వీర్యం....**

ప్రతి నెల రైతు వేదికల నిర్వహణ ఖర్చుల కింద రూ. 9 వేలు ఇస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. రైతు వేదికలు 2020 - 21 అందుబాటులోకి వచ్చాయి. అప్పటి నుంచి కేవలం 5 నెలలకు సంబంధించి నిర్వహణ ఖర్చులు విడుదలయ్యాయి. రూ. 45 వేలు మంజూరు చేసి ఈ డబ్బును వ్యవసాయ విస్తరణ అధికారులు ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. ప్రతి నెల కరెంట్ బిల్లులకు రూ. 1000, స్వీపర్ వేతనం రూ. 3వేలు, తాగునీటి అవసరాలకు రూ. 500, స్టేషనరీకి రూ.1000, సమావేశాల నిర్వహణకు రూ. 2500, ఇతర ఖర్చులకు రూ. వెయ్యి ఖర్చు చేయాల్సి ఉంది. కాగా ప్రభుత్వం మంజూరు చేసిన నిర్వహణ ఖర్చులో కరెంట్ బిల్లు, స్వీపర్ బిల్లు ఖచ్చితంగా చెల్లించాలి. మిగతా వాటిపై మండల వ్యవసాయ అధికారులకే తెలియాలి.

**- ఏఈవో లు ఉండాల్సిందే....**

క్లస్టర్ ఒకరు చొప్పన వ్యవసాయ విస్తీర్ణాధికారులను (ఏఈవో) ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. రైతు వేదికల నిర్వహణ వ్యవహా రమంతా ఏఈవోలు చూసుకోవాలి. ఏఈవోలు నిత్యం రైతు వేదికలకు రావాల్సిందేనని, అక్కడ ఏర్పాటు చేసిన రిజిష్టర్‌లో సంతకం చేయాలని గత ప్రభుత్వం కొత్త నిబంధన తెచ్చింది. ఒక వేళ ఎక్కడికైనా వెళ్తే రిజిష్టర్‌లో వివరాలు రాసి పెట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. మండలాల్లో పర్యటనకు వచ్చే జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు రైతు వేదికలను సందర్శించాలని సూచించింది.

**- సమావేశాలకు అనుమతి....**

రైతు వేదికలు అన్ని శాఖలకు వేదికగా ఎప్పుడు మారనున్నాయి. ఎవరైనా ఇక్కడ సమావేశాలు నిర్వహించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించేలా చూడాలని, ఇప్పటికైనా రైతు వేదికలు వినియోగంలోకి తెచ్చి అధికారులు అందుబాటులో ఉండి రైతుల సమస్యలు తెలుసుకునే విదంగా అందుబాటులో ఉండాలని ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# సామాన్యులపై భారం మోపిన బిజెపికి ఓటు ఎందుకు వేయాలి

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**- కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు**

**సూర్య జగిత్యాల**

సామాన్యులపై భారం మోపిన బిజెపికి ఓటు ఎందుకు వేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీట్ బజార్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆకుల నాగరాజు ఆధ్వర్యంలో బిఆరెస్ నుండి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సమక్షంలో న్యాలం బాబు, వరద శ్రీనివాస్,



వరద శ్రీకాంత్, సమిండ్ల చిరంజీవి, ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, 100 మంది వివిధ పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో క్రూడాయిల్ ధర తగ్గిన పెట్రోల్ రేట్ తగ్గించకుండా సామాన్య పేద ప్రజల పైన భారం వేస్తున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వం అన్నారు. ప్రతి పేదవారి అకౌంట్లో వేస్తా అన్న 15 లక్షల రూపాయలు ఎంత మంది అకౌంట్ లో వేశారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల కోసం ఏం చేసింది ఏం చేస్తున్నది అని ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. పని లేని వేళలో పని కల్పించాలని గొప్ప ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకాన్ని అమలు చేస్తే ఈ ప్రభుత్వం దాని నీరుగార్చే విదంగా చేస్తుందని అన్నారు.



రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ పథకాలు పేద ప్రజలకు అందించడమే లక్షంగా అమలు చేస్తోంది అని అన్నారు..ప్రభుత్వం ఏర్పడిన తదుపరి మొదట మహిళలకు ఉచిత బస్ సౌకర్యం తో పాటు ఆరోగ్యశ్రీ పథకం 3 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు చేశామని, 500 రూపాయలకే సిలిండర్ పథకం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఫ్రీ విద్యుత్ పథకం, పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు.


## తెలంగాణ ప్రాజెక్ట్ రెండో యూనిట్‌ను

# జాతికి అంకితం చేసిన ప్రధాని మోడీ

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి రామగుండం ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్మించిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (స్టేజ్-1) 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రెండవ యూనిట్ ను భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జాతికి అంకితం చేశారు. ఈ మేరకు సోమవారం అదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ప్రధాని మోడీ రూ.8,007 కోట్ల పెట్టుబడితో, అల్ట్రా-సూపర్‌క్రిటికల్ టెక్నాలజీని ఉపయోగించి నిర్మించిన ఈ యూనిట్ ను వర్చువల్ గా ప్రారంభించారు. కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను గణనీయంగా తగ్గించడంతో పాటు సరైన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో ఈ ప్రాజెక్టు పని చేస్తుందని మోడీ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంతో తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరచడమే కాకుండా దేశవ్యాప్తంగా నిత్యం సరసమైన, అధిక-నాణ్యత విద్యుత్ లభించే అవకాశాలు ఉన్నాయి. మూడు రోజుల క్రితం వాణిజ్య ఉత్పత్తిలోకి తీసుకున్న తెలంగాణ ప్రాజెక్ట్ రెండవ యూనిట్ ను ప్రధాని మోడీ వర్చువల్ విధానంలో అదిలాబాద్ జిల్లా నుండి ప్రారంభించగా లైవ్ లో ఈ వేడుకను చూసేందుకు ఇక్కడి ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్ షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్ట్ ఉన్నతాధికారులు, స్థానిక అధికారులు, పలువురు ప్రజా పతినిధులు, యూనియన్, అసోసియేషన్ ల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





## మంత్రి పొన్నంకు మహా శివరాత్రి ఆహ్వాన పత్రిక అందజేత

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 7నుంచి ప్రారంభం కానున్న మహాశివరాత్రి ఉత్సవాలకు మంత్రులను ఆహ్వానించారు. సోమవారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లను వారి కార్యాలయాల్లో కలిసి రాజన్న ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ ఆహ్వానించారు. అనంతరం దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్ ను ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ కు ఆహ్వాన పత్రికను అందజేశారు.

## పేద ప్రజల కళ్లలో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా 200 వందల యూనిట్ల వరకు విద్యుత్ పై జీరో బిల్ ఇస్తున్నామని పేర్కొన్నారు.గతంలో 500రూపాయలు ఉన్న సిలిండర్ ధరకే,నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే ధరకు ప్రజలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దన్నారు.ఆర్టీసీ బస్‌లో జీరో టికెట్ మాదిరిగా, జీరో కరెంటు బిల్లు ఇస్తున్నామని, అర్హులైన వారందరికి ఆరు గ్యారంటీలు అమలైయ్యే విధంగా అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచి ంచారు . సెస్ ను విద్యుత్ బోర్డులో కలపాలని ఈ ఆర్ సి సిఫార్స్ చేశారని,ఎంతో చరిత్ర కలిగిన సెస్ సంస్థను కాపడుకునే బాధ్యత అందరి పైన ఉందన్నారు. సంస్థను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని, అవినీతి మరకలు లేకుండా చూసుకోవాల్సిన భాధ్యత సెస్ పాలకవర్గా నిదేనన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధిలో ఎవరు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, జిల్లా అభివృద్ధి ఏక్కడ కూడా ఆగదని,రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.. ఈ నెల 7 తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన ఉందని, ముఖ్యమంత్రి పర్యటన జిల్లా అభివృద్ధికి, పలు సమస్యల పరిష్కారనికి తగిన తోడ్పాటు అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా పరిషత్ చైర్మన్ నేలకొండ అరుణా రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జిందం కళా చక్రపాణి, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తోపాటు అధికారులు, పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు,సెస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించండి

**- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ధరణి పెండింగ్ కేసులను తహసీల్దార్లు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ధరణి పెండింగ్ కేసులపై జిల్లాలోని తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ ఫైళ్లను త్వరగా క్లియరెన్స్ చేయాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజావాణి, ప్రజాదర్బార్ విన్నపాలను వెంటవెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి తహసీల్దార్ లందరూ హాజరుకావాలని పేర్కొన్నారు. ఎప్పటి సమస్యలను అప్పుడే పరిష్కరించాలని, నెలల తరబడి ఉంచుకోవద్దని సూచించారు. సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా ఉంటూ, లేనిపోని ఇబ్బందులు పడవద్దని పేర్కొన్నారు. ఫైల్స్ క్లియరెన్స్, పలు అంశాలపై సుదీర్ఘంగా దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, డి.ఆర్.ఓ పవన్ కుమార్, డిపిఓ రవీందర్, ఆర్డిఓ కే మహేశ్వర్, వివిధ మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు అవగాహన

**సూర్య జగిత్యాల**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళలకు సోమవారం పలు విషయాలపై అవగాహన కల్పించారు. జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళలతో సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సదర్భంగా మహిళ సాధికారత,లింగ వివక్షత, చిన్న పిల్లలపై హింస పై అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. మహిళల, పిల్లల హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. మహిళలు, పిల్లలపై జరిగే అకృత్యాల నివారణకై ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లను ఏర్పాటు చేశారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉమెన్ హెల్ప్ లైన్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 , చైల్డ్ హెల్ప్ లైన్ కోసం 1098 నెంబర్ లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దయావతి, యతీశ్వరి, నీలవేణి, మహిళలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

## - ప్రజావాణి ఫిర్యాదులు :50 - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ దివాకర తో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల



నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధి కారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యా దులపై సానుకూలంగా వ్యవహరి ంచడంతో పాటు సమస్యల పరిష్కా రానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 50 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డిఒలు, మధుసుధన్, ఆనంద్ కుమార్, ఎన్. శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన కోరుట్ల విద్యార్థులు

**సూర్య -కోరుట్ల**

రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కోరుట్ల ఒకినోవా విద్యార్థులు18 పతకాలను సాధించారు. ఆదివారం వేములవాడ లోని మహాలింగేశ్వరా గార్డెన్ లో, ఒకినోవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో, 4వ తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2024, రాష్ట్ర కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కోరుట్ల కి చెందిన ఒకినోవా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు సీనియర్ జూనియర్ కటా, కుమ్మితే విభాగంలో ఇతర జిల్లాలతో రసవత్తరంగా పోటీ పడి 18 పతకాలు సాధించారని కోచ్ అల్లే రమేష్ తెలిపారు. కోరుట్ల కరాటే విద్యార్థులు రాష్ట్ర కరాటే పోటీల్లో కటా మరియు కుమ్మిటే విభాగంలో 1. బి. అక్షర - బంగారు పతకం 2. ఎ. అక్షర - బంగారు పతకం, 3. జే. శ్రిహిత - బంగారు పతకం, 4. సిహెచ్. మనోగ్న - బంగారు పతకం, 5. ఎన్. తేజస్విని - బంగారు పతకం, 6. ఎన్. దుర్గ రోహిత్ - బంగారు పతకం , 7. ఐ. హర్షిత్ - బంగారు పతకం , 8. ఐ. మధురిమ - బంగారు పతకం, 9. అనన్య - బంగారు పతకం, 10. సిహెచ్. వైష్ణవి - వెండి పతకం, 11. టి. వర్ణిక - వెండి పతకం, 12. అర్. వాగ్దేవి - వెండి పతకం, 13. ఎం. శ్రీ మహా - వెండి పతకం 14. ఎండి. రుఫియ - వెండి పతకం, 15. జే. షణ్ముఖ్ తేజ - వెండి పతకం, 16. ఎన్. నిత్యప్రియ శ్రీ - కాంస్య పతకం, 17. కే. భన్సిధర్ - కాంస్య పతకం, 18. టి. రిత్విక్ - కాంస్య పతకం మొత్తం 18 పతకాలు సాధించగా, అందులో బంగారు పతకాలు - 09, వెండి పతకాలు - 06, కాంస్య పతకాలు - 03, సాధించి కోరుట్ల కి వన్నె తెచ్చారు, ఈ పతకాలు సాధించినందుకు గాను టీమ్ కప్ నీ ఆర్గనైజర్ కమ్ సెన్సాయి మన్నన్, తెలంగాణ చీఫ్ కే. వసంత్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. పథకాలు సాధించినందుకు గాను తోటి మాస్టర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు వీరిని అభినందించారు.

## పలువురికి ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య బీర్పూర్**

బీర్పూర్ మండలం లో పలువురిని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ సోమవారం పరామర్శించారు. రేకులపల్లి బిఆర్ఎస్



పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మెడి రాజయ్య తండ్రి మేడి చంద్రయ్య అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొల్వాయ్ గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి సల్ల వెంకటేష్ కూతురు సాయి శ్రీజ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. గ్రామానికి చెందిన ఆర్మీ ఉద్యోగి జక్కుల వెంకటేష్ రోడ్డు ప్రమాదం లో గాయపడగా వారిని పరామర్శించారు. తుంగురు గ్రామానికి చెందిన సంపతి పెద్ద ఐలన్న కుమారుడు పెద్దాపురం అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారివెంట నాయకులు కోలుముల రమణ, అశోక్, శ్రీనివాస్ రావు, రామకిస్టు గంగాధర్,ఆడెపు రవి సాయి, రాజేష్, రమేష్, జలపతి,జక్కుల చంద్రయ్య,మ్యాడ మల్లేష్, శంకర్, తదితరులు ఉన్నారు.



## 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగదారులు అర్హులు

### - కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు.

**సూర్య, రాయికల్**

200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే వినియోగదారులు గృహజ్యోతి పథకానికి అర్హులని విద్యుత్తు ఏఈ అర్జున్ అన్నారు.సోమవారం రాయికల్ పట్టణంలోని 11 వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి లబ్ధిదారులకు జీరో బిల్లు ను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగదారులు గృహ జ్యోతి పథకానికి అర్హులన్నారు.రాయికల్ పట్టణం,మండల వ్యాప్తంగా 12744 గృహ జ్యోతి లబ్ధిదారులు ఎంపికైనట్లు తెలిపారు.మార్చి నెల నుండి 0 బిల్లుతో కూడిన విద్యుత్ చీటీని విద్యుత్ అధికారులు లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వచ్చి అందిస్తారని ఆయన తెలిపారు.రేషన్ కార్డు ఉండి జీరో బిల్లు రానివారు,ప్రజా పాలనలో దరఖాస్తుల సవరణకు,నూతన లబ్ధిదారుల దరఖాస్తుకు రాయికల్ పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో,మండల ప్రజలు ఎంపీడీవో కార్యాలయంలోని ప్రజా పాలన కౌంటర్లు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.పెండింగ్లో ఉన్న విద్యుత్ బిల్లులను చెల్లించాలని సూచించారు.అనంతరం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు గృహ జ్యోతి పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నదని,లబ్ధిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డి,నాయకులు ఏద్దండీ దివాకర్,బత్తిని నాగరాజ్, పడిగెల రవీందర్ రెడ్డి,షంషీర్, మోబిన్, బత్తిని భూమయ్య, నరసింహారెడ్డి,దాసరి గంగాధర్, జక్కుల రవి, సింగనీ రమేష్,మసూద్,కడకుంట్ల నరేష్,వాసం దిలీప్, లక్ష్మీనారాయణ, అశోక్, రామ్ కి,సందెల రాజేష్,కొత్తపెల్లి గోపాల్, మల్లేశం,రాజేష్,రాజీవ్ ,శివ,సిర్ప సంతు,సుధవేణి మురళి,వేణు, రాజేందర్,కటకం సాయి,బైరి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, మెట్ పల్లి టౌన్**

పట్టణంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే గౌడ ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ నూ సోమవారం రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పూదరి నర్సాగౌడ్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని మరియు పట్టణ మరియు మండల, గ్రామాల ప్రతి గౌడ కుల బాంధవులు ఉమ్మడి కరీంనగర్లో జరిగే మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ సన్మానం అలాగే మన గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని గౌడ సంఘం కుల బాంధవులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పడాల నారాయణ గౌడ్, చర్లపల్లి చిన్న అంజగౌడ్, జోగినపల్లి రాజేశ్వర్, కుంట నారాయణ, పుల్ల చిన్నయ్య, దేవదాసు, సత్యనారాయణ, ఉత్కం వెంకట్, నారాయణ, చర్లపల్లి ఆనంద్, ఉత్కం వెంకటేశ్వర్లు, తదితర గౌడ నాయకులు పాల్గొన్నారు.








## గొల్లపల్లి లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**సూర్య గొల్లపల్లి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని,.గొల్లపల్లి మండల, కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో సోమవారం సూపర్వైజర్ మమత మాట్లాడుతూ స్త్రీ లేకపోతే గమనం లేదు. స్త్రీలేకపోతే సృష్టిలో జీవం లేదు. ఒక స్త్రీ తల్లిగా లాలిస్తుంది చెల్లిగా తోడుంటుంది. భార్యగా బాగోగులు చూస్తుంది, కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తుంది. సమాజంలో అన్ని మారుతున్నాయి మహిళల పట్ల ఆలోచన ధోరణి తప్ప. నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలం. అందుకే ఐక్యరాజ్యసమితి మార్చి 8వ తేదీ న ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా నిర్వహిస్తుంది. ఎక్కడ స్త్రీలు పూజించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని అర్థం. తర్వాత లింగ సమానత్వం గురించి కూడా వివరి ంచడం జరిగింది. బాలికలు మహిళలపై జరుగుతున్న హింస గురించి వివరిస్తూ వాటిని అరికట్టే విధానాలను గురించి అలాగే గృహహింస నుండి రక్షణ కల్పించడం, వరకట్నం వేధింపులు లైంగిక హింస ఆడపిల్లల అత్యాచారాన్ని అరికట్టడం బ్రూణ హత్యల గురించి వివరించడం జరిగింది. అలాగే టోల్ ఫ్రీ నెంబర్స్ 181,1098 గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత సఖి వన్ స్టాప్ సెంటర్ సైకో సోషల్ కౌన్సిలర్ గౌతమి, శారద అంగన్వాడీ టీచర్స్ ఉమా, సరోజన, అనంతలక్ష్మి, విజయ, హరిప్రియ, జమున, ఏఎన్ఎం రజిత, ఆశ వర్కర్ ,మహిళలు పాల్గొనడం జరిగింది.



## ప్రతి వ్యక్తి స్వీయ రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలి.

### - తహసిల్దార్ ఎంఏ ఖయ్యూం.

**సూర్య, రాయికల్**

ప్రతి వ్యక్తి స్వీయ రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలనీ రాయికల్ తహసిల్దార్ ఎం ఏ ఖయ్యూం అన్నారు. రాయికల్ పట్టణంలోని స్థానిక విశ్వ శాంతి పాఠశాలలో జాతీయ భద్రతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ యంఏ.ఖయ్యుం, స్వాతంత్ర్య సమర యోధుడు,శతాధిక వయో వృద్ధుడు జైన్ ఉల్ ఉద్దీన్,మండల ప్రెస్ క్లబ్ జాయింట్ ఆక్షన్ కమిటీ అధ్యక్షులు వాసరి రవి హాజరు అయ్యారు.ఈ సందర్భంగా తహశీల్దార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత యువత చెడు మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా,తమ జీవితంలో ఉన్నత మైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని,వాటిని సాధించే దిశగా కష్టపడాలి అని అన్నారు.సమాజంలోని మంచి చెడులను హంసలాగా గ్రహించి భవిష్యత్తులో అనుకున్న మంచి లక్ష్యాల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం స్వాతంత్ర సమరయోధుడు జైన్ ఉల్ ఉద్దీన్ స్వాతంత్ర్య ఉద్యమంలో తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల చైర్మన్ మచ్చ గంగాధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన ఈ జీవితాన్ని భద్రత దృష్ట్యా నియమాలను పాటిస్తూ చదువులో రాణిస్తూ,భవిష్యత్తుని ఉన్నతంగా మలుచుకోవాల్సిందిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు మచ్చ లలిత, విద్యాన్వేష్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## హెల్ప్ డెస్క్ ఏర్పాటు..

**సూర్య ఇబ్రహింపట్నం**

గృహలక్ష్మి, గృహజ్యోతి పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నవారు సంబంధిత పథకాల సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో తప్పులు దొర్లి ఉంటే వాటిని సరి చేసుకోవడానికి ప్రజాపాలన హెల్ప్ డెస్క్ ను మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. మార్పులు చేసుకోదలచిన వారు ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ రేషన్ కార్డు నెంబర్ ద్వారా లాగిన్ అయి మార్పులు చేసుకునే వేసులుబాటు ప్రభుత్వం కల్పించింది.

# నేర ప్రవర్తన మార్చుకోకపోతే చట్ట పరిధిలో కఠిన చర్యలు

## -కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించండి -'ఖని' ఏసిపి ఎం.రమేష్

**సూర్య-గోదావరిఖని:**

పాత నేరస్తులు తమ నేర ప్రవర్తనను మార్చుకోకపోతే చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ హెచ్చరించారు. ఈ మేరకు సోమవారం పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన పాత నేరస్తుల కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఏసిపి పాల్గొని మాట్లాడారు. రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు పెద్దపల్లి డిసిపి డిసిపి పెద్దపల్లి చేతన పర్యవేక్షణలో నిత్యం నేల ప్రవర్తన కలిగిన వారిపై నిగా ఉంటుందని తెలిపారు. పాత నేరస్తుల జీవన విధానంతో పాటు, ప్రస్తుత వారి కుటుంబం స్థితిగతులను అడిగి తెలుసుకొని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలని సూచించారు. శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తే కఠిన



చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలపై దాడులకు పాల్పడితే సహించేది లేదని, రౌడీ షీటర్లపై పిడి యాక్ట్ పెట్టేందుకు సైతం వెనకాడమని స్పష్టం చేశారు. ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైండోవర్ చేయడం వలన వారిపై పోలీస్ నిఘా ఉంటు ఒదని, వారి కదలికలు, ప్రవర్తనను తాము ఎప్పటికప్పుడు తెలుసుకోవడం జరుగుతుందని చెప్పారు. బైండోవర్ కాలంలో ఏదైనా నేరానికి పాల్ప డితే జరిమానా తో పాటు జైలు శిక్ష లేదా రూ.2లక్షల జరిమానా విధించడం జరుగు తుందని ఏసిపి రమేష్ హెచ్చరించారు. గోదావరిఖని ఒకటో పట్టణ ప్రాంత పరిధిలో గల రౌడీషీటర్లు ప్రతినెల 1వ తేదీ, 16వ తేదీ లోపల పోలీస్ స్టేషన్ కు తప్పనిసరి హాజరు కావాలని, క్రిమినల్ కేసుల్లో, భూ వివాదాలు, ఇతరత్రా సివిల్ కేసుల్లో తలదుర్చినట్లయితే అట్టి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కొంతమంది రౌడీషీటర్ లు, సస్పెక్ట్ షీటర్లు వారికి తెలియకుండానే కొన్ని తీవ్రమైన నేరాలలో పాల్గొనడం జరుగుతుందని, దీంతో వారి కుటుంబ సభ్యులు, భార్య పిల్లలు తీవ్రమైన బాధను అనుభవించడం జరుగుతుందని చెప్పు కొచ్చారు. క్షణికావేశాలకు, ప్రలోభాలకు లోనై కేసుల్లో, నేరాల్లో పాల్గొనకుండా కుటుంబ సభ్యు లతో ఆనందంగా జీవించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సీఐ ఏ.ఇంద్రసేనారెడ్డి, అదనపు సీఐ రవీందర్, ఎస్సైలు సమ్మయ్య, సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.




## చివరి ఆయకట్టు వరకు పంట పొలాలకు సాగునీరు అందించాలి

### -మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆకస్మిక కెనాల్ సందర్శన

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలోని మంథని ప్రాంత రైతులకు సాగునీరు అందించవల సినదిగా జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ స్వయంగా డి-83 కెనాల్ ఘావపూర్ గుండారం మరియు బేగంపేట కెనాల్ లలో సాగునీటి నీ పరిశీలించారు గుండారం చెరువుకు 200 క్యూసెక్కుల నీరు దిగువా బేగంపేట చెరువు నుండి 350 క్యూసెక్కుల నీరు రైట్ సైడ్ కెనాల్ ద్వారా మంథని, ముత్తారం రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే లక్ష్యంగా రైతుల పంట పొలాలకు పూర్తి స్థాయి లో సాగునీరు అందించే విధంగా చూడాలని పలు శాఖ అధికారులను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో. జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, నీటిపారుదల శాఖ ఈఈ బలరాం, డిఈఈ రమేష్, ఈఈ కొవ్వూరి రాజేందర్, కాంగ్రెస్ నాయకులు అరెల్లి కొమురయ్య, ముస్త్యాల శ్రీనివాస్, ఆకుల ఓదెలు, పర్శవేన మోహన్, మాదసి శ్రీనివాస్, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-3 %ం% అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం సి.ఎన్.సి.ఓ.ఏ.-లేడీస్ క్లబ్ సభ్యులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఇట్టి ఆటల పోటీలను లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి-సుధాకరరావు మరియు కొప్పుల విజయలక్ష్మి-వెంకటేశ్వర్లు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఈ పోటీలో పాల్గొనడం చాలా సంతోషమని, గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ కార్యదర్శి సి.హెచ్. గీతారాణి , కమిటీ సభ్యులు హారిని, ప్రసన్న, లావణ్య, నిఖిత,కోమలి లతో పాటు ఇతర మహిళలు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ఒకే రోజు కుక్కల చేసిన దాడుల్లో గాయపడిన 2 సంవత్సరాల వయస్సు గల చిన్నారి మహావీర్ చౌహాన్ తీవ్రంగా గాయపడడం జరిగింది. తలకి కంటికి బలమైన గాట్లు పడడం వల్ల ఇప్పటికే చికిత్స చేయుటకు 3 లక్షల వరకు ఖర్చయింది. బాబు తండ్రి సెంటినరీ కాలనీ లోని ఒక బేకరీలో కూక్ గా పనిచేస్తున్నారు. వారి యొక్క ఆర్థిక పరిస్థితి చుట్టుపక్కల వారు మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే అత్యవసర చికిత్స పరిస్థితిని పలువురికి తెలియజేయగా చలించిన కుందారపు సంతోష్ 5000 రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే స్పందించిన సంతోష్ ను అభినందిస్తూ,ఇంకా ఎవరైనా సహాయం చేసే వాళ్ళు ఉంటే స్పందించాలని మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మేకల మారుతి యాదవ్, కళాధర్ రెడ్డి, తీగల శ్రీధర్, గొట్టిముక్కల మల్లేష్, మల్లయ్య ,బుస కనకయ్య,రాజు,సది , కనకరాజ్, ఉత్తమ్ సింగ్ పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - జిల్లా పంచాయతీ అధికారి లత

**సూర్య-పెద్దపల్లి రూరల్**

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి లత అన్నారు. మండలంలోని అప్పన్నపేట గ్రామంలో నర్సరీ తో పాటు ప్రభుత్వ పాఠశాల, డంపింగ్ యార్డ్ లను డిపిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా డిపివో మాట్లాడుతూ ట్రాక్టర్ల ద్వారా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. వేసవి దృష్ట్యా నర్సరీ లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు మొక్కలకు నీరు అందించాలని అన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్నా భోజనం పై ఆరా తీశారు . డిపివో వెంట ఎంపీ ఓ సుదర్శన్ ,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ లు ఉన్నారు.



## మహాశివరాత్రి జాతర పోస్టర్ ఆవిష్కరణ.

**సూర్య ఓదెల**

ఓదెల మండలం ఉప్పరపల్లె గ్రామంలోని శివ గట్టు మల్లికార్జున స్వామి మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా జాతర పోస్టర్ ను స్థానిక శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు వారి నివాసంలో సోమవారం రోజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోపరపల్లి ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి, ఉప్పరపల్లె మాజీ సర్పంచ్ కొప్పుల రవి, కొప్పుల నాగార్జున, మేకల తిరుమలేష్బొంగోని శ్రీనివాస్ , గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# జిల్లా ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశం

## -పాల్గొన్న జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్

**సూర్య-గోదావరిఖని:**

పెద్దపల్లి జిల్లా ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశం సోమవారం సాయంత్రం ఇక్కడి ఎన్టీపీసీ లోని మిలీనియం హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో మిషన్ భగీరథ, వ్యవసాయ, జిల్లా సంక్షేమ, సాగు నీరు, మైనింగ్, పశుసంవర్ధక, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా అధికారులు చూడాలని కోరారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎస్సారెస్పీ-డి83, డీ86 కాలువల కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందాలని, రైతుల పొలాలు ఎండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గొర్రెల పంపిణీ పథకం క్రింద ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇప్పటికే డీడీలు చెల్లించి గొర్రెల యూనిట్ల రాని వారికి డిడీ సొమ్ము తిరిగి చెల్లించే ప్రక్రియ వేగవంతం చేయాలని, గ్రామ పంచాయతీలలో జాతీయ ఉపాధి హామీ పనులు



నిబంధన మేరకు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఉన్న ఇసుక దంపుల నుంచి లారీల ద్వారా అక్రమంగా ఇసుక రవాణాను నియంత్రించాలని, గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులకు, పెద్దపల్లి జిల్లా నివాసుల సొంత అవసరాలకు ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తీసుకువెళ్లే అవకాశం ఉందని, లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణాను నియంత్రించాలని, దంపుల వద్ద సీసీ కెమెరాలు పరిశీలించి అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఓదెల జడ్పిటిసి సభ్యుడు గంట రాములు మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా మినీ అంగన్వాడి కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సారెస్పీ కింద ఆయకట్టు రైతులకు సాగునీరు అందించడంలో అధికారులు అలసత్వం వహించడం వల్ల పంటలు ఎండిపోతున్నాయని, అవసరమైన మేర సాగునీటిని వెంటనే విడుదల చేయాలని ఆయన కోరారు. లారీల ద్వారా జిల్లాలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని, ఇప్పటికే అక్రమంగా ఇసుక రవాణా తరలించుకుని వెళ్లిన లారీల వివరాలు సీసీ కెమెరాల ద్వారా సేకరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో 15 వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించుకొని అవసరమైన ఇండ్లకు నూతన ట్యాప్ కనెక్షన్లు అందించాలని, రాబోయే వేసవికాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మిషన్ భగీరథ, ఇంట్రా పనుల నాణ్యత, చెల్లించిన బిల్లులు తదితర అంశాలపై విచారణ జరపాలని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల కింద చేపట్టే పనులు చట్ట ప్రకారం జరగాలని, గ్రామసభ నిర్వహించి పనులు గుత్తేదారులకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ సీఈవో కె.నరేందర్ తోపాటు ఆయా ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల మున్సిపల్ అంచనా బడ్జెట్ 84 కోట్లతో ఆమోదం

**- చైర్ పర్సన్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల మున్సిపల్ లో 2024- 25 ఆర్థిక సంవత్సరానికి గాను 84 కోట్లతో అంచనా బడ్జెట్ ఆమోదించారు. సోమవారం సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అర్థవంతంగా అంచనా బడ్జెట్ రూపకల్పన చేసిన సిరిసిల్ల పురపాలక సంఘం పాలకవర్గాన్ని అభినందించారు. మున్సిపల్ ఆదాయ వనరుల అయిన ఇంటి, నీటి పన్నుల వసూలు, ఇతర రకాల పన్నులను, మున్సిపల్ వ్యాపార సముదాయాల అద్దె వసూలు వంటివి



పూర్తిస్థాయిలో వసూలు చేసి ఆదాయాన్ని పెంపొందించే దిశగా కృషి చేయాలి అన్నారు. విలీన గ్రామాల అభివృద్ధి, మురికివాడల అభివృద్ధి, వెనకబడిన వాడల అభివృద్ధికై, అధిక నిధులను కేటాయిస్తూ, హరితహారం కార్యక్రమానికి కూడా నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ గత 2023-24 ఆర్థిక సంవత్సరానికి దాదాపు 78 కోట్ల 99 లక్షల 46 వేల రూపాయల బడ్జెట్ ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.అదే క్రమంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను మున్సిపల్ ఆదాయం, ఖర్చుల అంచనాలతో దాదాపు 84.32 కోట్ల రూపాయల బడ్జెట్ అంశాలను రూపొందించి ప్రత్యేక సమావేశంలో ఆమోదించుకోవడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, పారిశుధ్య నిర్వహణ,వీధి దీపాల నిర్వహణ, మంచినీటి సరఫరాకోసం నిధులను కేటాయించుకోవడం జరిగిందని అన్నారు. పూర్తి బడ్జెట్లో 10% నిధులను 2019 మున్సిపల్ చట్టం ప్రకారం హరితహారం కార్యక్రమానికి కేటాయించడం జరిగిందని వివరించారు. ఈ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డి.లావణ్య, వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్, కౌన్సిలర్ లు, కో-ఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.






## గౌడ ఆత్మీయ సమ్మేళనను విజయవంతం చేయండి

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10న కరీంనగర్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా,సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు గౌడ సంఘాల ఐక్యవేదిక జిల్లా కోఆర్డినేటర్ జగన్ గౌడ్ అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుగ్గిల జగన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో విరోచితంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసత్వాన్ని పునికి పుచ్చుకొని తెలంగాణ సాధన ఉద్యమంలో తనదైన పాత్ర పోషించిన గౌడ జాతి ముద్దుబిడ్డ బలహీన వర్గాల ఆశాజ్యోతి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఈనెల 10 ఆదివారం రోజున కరీంనగర్ వి కన్వెన్షన్ లో గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌడ సోదరీ,సోదరీమ ణులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుగ్గిళ్ల జగన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపా పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కొండా రమేష్,తీగల శేఖర్ గౌడ్,జిల్లా నాయకులు ఆకుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**- కాంగ్రెస్ శ్రేణులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటన నేపథ్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని లహరి గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన సిరిసిల్ల,వేములవాడ పట్టణాల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తారన్నారు.మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈనెల 7న రాజరాజేశ్వర స్వామి వారికి ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని అన్నారు.ధార్మిక, కార్మిక క్షేత్రల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జిల్లా పరిధిలో విద్య, వైద్యం, రోడ్లు మౌలిక వసతుల కల్పన కి కృషి చేస్తామని, జిల్లా పరిధిలోని పరిశ్రమల కోసం, ఇతర సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని,జిల్లా మంత్రుల సహకారంతో అభివృద్ధి లో ముందుకు వెళ్తాం అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయ, మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, పట్టణ అధ్యక్షులు చెప్యాల ప్రకాష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరెళ్ల బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



నేరెళ్ల ఘటనపై విచారణ చేపట్టి బాధి తులకు పరిహారం ఇప్పిం చాలని లేకుంటే ఈనెల 7న సిరిసి ల్లాలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని బహుజన స్టూడెంట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ సద్దాం హెచ్చరించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బహుజన స్టూడెంట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సద్దాం మాట్లాడుతూ దేశం మొత్తం తలదించుకునే విధంగా జరిగిన ఘటన పైన న్యాయ విచారణ చేపట్టి బాధితులకు వెంటనే ఆర్థిక సాయం ప్రకటించి,కేసులను త్వరితగతిన ప్రత్యేక కోర్టు ద్వారా విచారణ జరిపించాలని అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానికి ప్రతిగా బదులు ఇచ్చిన మాజీ మంత్రి కేటీఆర్ నేరెళ్ల విషయంలో నీ దమ్మున్న విచారణ చేయించుకో ముఖ్యమంత్రి అని రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా చెప్పడం జరిగిందన్నారు.అయినా ఇప్పటివరకు ఎందుకు విచారణ జరిపించలేదో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వమే ముందుకు వచ్చి నేరెళ్ల ఘటనలో కేటీఆర్ కు ఏ సంబంధం లేదని ఒక శ్వేత పత్రం అయినా రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ సద్దాం, రాష్ట్ర సెక్రెటరీ నిమ్మపల్లి రాజకుమార్, న్యాయవాది మరటి దినేష్,హైకోర్టు న్యాయవాది బట్టి భరత్, న్యాయ విద్యార్థి బెస్తా నరేష్,మరటి సురేష్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ లో మాజీ సర్పంచ్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బావుసాయిపేట లో బిఆర్ఎస్ కార్యకర్త వంగల సురేందర్ తండ్రి మురళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.వీరి వెంట ప్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య,మాజీ సర్పంచ్ గంగాధర్, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, రామతీర్థపు రాజు, కౌన్సిలర్ గోలి మహేష్, లింగంపేట ఎంపీటీసీ రమేష్ రావు, నాయకులు క్రాంతి కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు బైరగొని రాజేశం, నాయకులు దేవరాజ్, రహిం, హరినాథ్ రావు, షాదుల్, తదితరులు ఉన్నారు.

## బావిలో పడ్డ చుక్కల దుప్పి...

**- నీటి కోసం జనావాసాల్లోకి వన్యప్రాణులు..**

**సూర్య కోనరావుపేట**



దాహం తీర్చుకోవడానికి వచ్చిన ఒక చుక్కల దుప్పి నీళ్లు లేని వ్యవసాయ బావిలో పడిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో చోటుచేసు కుంది. గమనించిన రైతు అటవీ శాఖ అధికా రులకు సమాచారం అందించడంతో వారు దానిని సురక్షితంగా బావిలో నుండి బయటకు తీసి దానిని అడవిలోకి వదిలిపెట్టారు. వేసవికాలం సమీపించిన తరుణంలో జంతువులకు అడవిలో నీరు దొరకక జనావాసాల్లోకి వస్తున్నాయని వన్యప్రాణుల దాహార్తిని తీర్చడం కోసం అటవీశాఖ అధికారులు నీటి తొట్లెల ఏర్పాటు చేయకపోవడంతోనే జంతువులు ప్రమాదాలకు గురవుతున్నాయని గ్రామస్తులు అన్నారు. ఇప్పటికైనా ఆదేశాకు అధికారులు స్పందించి జంతువుల దాహం తీర్చడానికి అడవులలో నీటి తొట్లాలను ఏర్పాటు చేయాలని అన్నారు.

## మార్చి 6న జాబ్ మేళా...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 6న బుధవారం రోజున ఉదయం 11 గంటలకు పెద్దపల్లి బస్టాండ్ దగ్గర గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐ.టి.ఐ.)లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ, యువకులు హైదరాబాదులోని అపోలో ఫార్మసీలో ఫార్మసిస్ట్, ట్రైని ఫార్మాసిస్ట్, ఫార్మసీ ట్రైని, ఫార్మసీ అసిస్టెంట్, రిటైల్, ట్రైని అసోసియేట్, ప్రొడక్ట్ అడ్వైజర్ ఉద్యోగాల కొరకు డి-ఫార్మసీ, బి-ఫార్మసీ, ఎం-ఫార్మసీ, డిగ్రీ, బిబిఎం., ఇంటర్, పదవ తరగతి అర్హతలు గల వారు సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో, పూర్తి సమాచారంతో జాబ్ మేళా కు హాజరు కావాలని, ఎంపిక కాబడిన వారికి నెలకు వేతనము ఉద్యోగ స్థాయిని బట్టి ఉంటుందని ఇతర వివరాలకు 8985336947, 9502642441, 9885824326 ఫోన్ నంబర్ లలో సంప్రదించాలని తెలిపారు.



## పద్మశాలీలకు కేకే బహిరంగ క్షమాపణ చెప్పాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పద్మశాలి సమాజాన్ని అవమానిస్తూ మాట్లాడిన కేకే మహేందర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని లేకుంటే సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం హెచ్చరించండి.సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిన్నటి నుండి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై స్పందించిన కేకే మహేంద రెడ్డి పద్మశాలీలను అవమానిస్తూ మాట్లాడడంపై పట్టణ పద్మశాలి నాయకులు తీవ్రంగా ధ్వజమెత్తారు.ఒక చదువుకున్న వ్యక్తి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం అతని విజ్ఞతకు వదిలేస్తున్నామని, పద్మశాలీల ఆత్మగౌరవన్నీ దెబ్బతీసే విధంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడడం సరికాదని అన్నారు.నీకు దమ్ము,ధైర్యం ఉంటే బతుకమ్మ చీరల ఆర్డర్ ఇప్పించాలని అంతే తప్ప ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పద్మశాలి సమాజం సహించదని హెచ్చరించారు.కేక మహేందర్ రెడ్డి మాట్లాడిన మాటల్ని వెంటనే వెనక్కి తీసుకొని నేతన్న చౌరస్తా వద్ద క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈనెల 7న సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను పూర్తిస్థాయిలో అడ్డుకుంటామని పద్మశాలి జేఏసీ పక్షన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పద్మశాలి నాయకులు బొల్లి రామ్మోహన్,గుండ్లపల్లి పూర్ణచందర్,ఆడెపు రవీందర్,గెంట్యాల శ్రీనివాస్, వాసాల లక్ష్మీనారాయణ,దార్ల సందీప్,గాజుల బాలయ్య,డాక్టర్ బాలయ్య,మోర రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించిన అడ్లూరి - త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు పథకం అమలుకు సన్నాహాలు**

**సూర్య ధర్మపురి:** ఎన్నికల సమయంలో ఇచ్చిన అభయ హస్తంలోని ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ముదిరాజ్ కాలనీలో ఆరు గ్యారెంటీలలో భాగమైన గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి పెంపు వంటి రెండు గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందని అన్నారు. మిగిలిన గ్యారెంటీలలో భాగంగా గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ధర్మపురి నియోజక వర్గంలో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ ఎవ్వరు వినియోగించుకున్న ఎటువంటి డబ్బులు చెల్లించడం అవసరం లేదని తెలిపారు.



ధర్మపురి మున్సిపల్ పరిధిలో ఎక్కడైనా కరెంట్ పోల్స్ అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, దానికి సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ధర్మపురికి తాగు నీటి సమస్య పరిష్కారానికీ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఒక కోటి రూపాయలు కూడా కేటాయించడం జరిగిందన్నారు. అతి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళ పథకం కూడా అమలు చేయడం జరుగుతుందనీ, మిగిలిన గ్యారెంటీల అమలుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ధర్మపురి నియోజక వర్గంలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలన్నారు. ధర్మపురి అభివృద్ధికి అన్ని రకాల కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చైతన్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎస్ఈ సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ సత్తెమ్మ, వైస్ చైర్మన్ రామన్న, కౌన్సిలర్లు వేముల నాగ లక్ష్మి, జక్కు పద్మ, సంగనబట్ల సంతోషి, గరిగే అరుణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, నియోజక వర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహ రాజు ప్రసాద్, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొగిలి, అప్పం తిరుపతి, మహేష్, అశెట్టి శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా రంజాన్ ఏర్పాట్లు చేపట్టాలి

**- పండుగ ఘనంగా జరుపుకునేలా చర్యలు తీసుకోండి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కొద్ది రోజుల్లో రంజాన్ నెల ప్రారంభం కానున్న దృష్ట్యా ఈద్గాలు, మసీదుల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రంజాన్ నెల ప్రారంభం నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులు, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సౌకర్యాల కల్పనపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మసీదులు, ఈద్గాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. తాగునీరు, లైటింగ్ ఏర్పాటు



చేయాలని, పరిశుభ్రత వాతావరణం కల్పిస్తూ ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ముస్లిం మైనార్టీలు పండుగను ఘనంగా జరుపుకునేలా అధికారులందరూ కృషి చేయాలని చెప్పారు. నాణ్యతతో అభివృద్ధి పనులు చేపట్టాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని తెలిపారు. ముస్లింలందరూ అధికారులకు సహకరించాలని సూచించారు. విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని పేర్కొన్నారు. పలువురు ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా అన్ని సౌకర్యాలు కల్పించి తమకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, ఆర్డిఓ కే మహేశ్వర్, డిపిఓ రవీందర్ డిఎంహెచ్ ఓ డాక్టర్ సుజాత, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టౌన్ ఏసిపి నరేందర్, ఫైర్ ఆఫీసర్ వెంకన్న, అధికారులు ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య వేములవాడ**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం దర్శనానికి పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులతో పరిసరాలన్నీ సందడిగా మారాయి. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకు నేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడెమొక్కులు చెల్లించుకున్నారు. ప్రాంగణంలోని పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కళాభవన్ లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాలు స్వామివారి నిత్య కళ్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ భీమేశ్వర ఆలయం బద్దిపోచమ్మ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మేయర్ అనిల్ కుమార్

**సూర్య-గోదావరిఖని:**



బీఆర్ఎస్ పార్టీకి చెందిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ తో పాటు పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరగా వీరికి ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని గాంధీభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో మేయర్ తో పాటు కార్పొరేటర్లు, పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కొత్తగా పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు తీసుకువెళ్లి, సీఎం ఆశీస్సులు తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మేయర్ అనిల్ కుమార్ తో పాటు కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, మహాలక్ష్మి తిరుపతి, రమాదేవి శ్రీనివాస్, నీలం పద్మ గణేష్, శంకర్, కల్వల శిరీష సంజీవ్, ఇంజపురి పులేందర్, దొంతు శ్రీనివాస్, దుబాసి లలిత మల్లేష్, జెట్టి జ్యోతి రమేష్, బాల రాజ్ కుమార్, మేకల సదానందం, కొమ్ము వేణు, పొన్నం విద్య లక్ష్మణ్ గౌడ్ తదితరులతో మాజీ కార్పొరేటర్ కుంట సాయి, మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్ పాష ఉన్నారు.



# వేతనాల కోసం ఎదురుచూపు

**- ఇబ్బందుల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకులు**

**సూర్య, హుజురాబాద్**

చేసిన కష్టానికి ఫలితం లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన నిర్వాహకులు... వేతనాలు ఐదు నెలలుగా అందకపోవడంతో తీవ్ర నిరాశలో ఉండి ఆవేదన చెందుతున్నారు. హుజురాబాద్ మండలంలో ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 49 ఉండగా వాటిల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెట్టే నిర్వాహకులు మొత్తం 89 మంది ఉన్నారు. వీరికి సెప్టెంబర్ వరకు వేతనాలు ప్రభుత్వం అందించింది. అక్టోబర్ నుండి నేటి వరకు ప్రభుత్వం వేతనాలు అందించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులకు వేతనాలు తక్కువగా ఉండడం అందరికీ తెలిసిందే. ఎంతో కాలంగా అతి తక్కువ వేతనంతో పని చేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులు అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం వారికి వేతనాలు పెంచింది. పెరిగిన వేతనాలు రెండు నెలలు వారికి అందాయి. కానీ అక్టోబర్ నుండి ఫిబ్రవరి వరకు వేతనాలు అందక నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు, మూడు సార్లు తమకు వేతనాలు ఇవ్వాలని కోరుచూ వంట సైతం మానివేసి నిరసన తెలిపారు. కానీ ఫలితం మాత్రం శూన్యం. విద్యాశాఖ అధికారులు మాత్రం ప్రభుత్వం నుండి నిధులు మంజూరు కాగానే మీకు అందిస్తామని చెప్తున్నారు. కానీ 5 నెలల జీతం రాకపోవడంతో నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు తమ వేతనాలను మంజూరు చేయాలని వారు కోరుతున్నారు.



**జిల్లా పోలీస్ కార్యాలయాల సముదాయాన్ని**

# ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

**- ఈనెల 7న ప్రారంభించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**- పనులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణంలోని బైపాస్ లో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌లు సంబంధిత అధికారులకు సూచించారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సిరిసిల్ల పట్టణంలోని బైపాస్ లో కొత్తగా నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ జిల్లా అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎస్పీ ఛాంబర్, గ్రీవెన్స్ సెల్ హాల్, సిసి కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్స్, మీటింగ్



హాల్ ,రిసెప్షన్ కౌంటర్ మరియు జిల్లా కార్యాలయ వివిధ విభాగాలకు గదులను పరిశీలించి తుది దశలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు గార్డెనింగ్,లైటింగ్ తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, ప్రారంభోత్సవనికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారుల వెంట వెంట మైనింగ్ ఏడీ రఘుబాబు, ఫైర్ ఆఫీసర్ వెంకన్న, డిఎస్పీ లు నాగేంద్రచారి, భీంశర్మ, మున్సిపల్ కమీషనర్ లావణ్య, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, తహశీల్దార్ షరీఫ్ మోహినుద్దీన్, సి.ఐ లు రఘుపతి, కరుణాకర్,పోలీస్ హౌసింగ్ బోర్డ్ ఏ. ఈ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడలతో మంచి గుర్తింపు

## - ప్రగతి హై స్కూల్ లో ఘనంగా స్పోర్ట్స్ మీట్

**సూర్య, రాయికల్**

విద్యతో పాటు క్రీడలల్లో రాణిస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని అతిథులు పేర్కొన్నారు.రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రీడా సమ్మర్ణం ఘనంగా నిర్వహించారు. క్రీడాకారులతో పరిచయం అనంతరం జాతీయ పతాకాన్ని, ఒలంపిక్స్ పతాకాన్ని ఎగురవేసి,క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా శాంతి కపోతాలను ఎగురవేసి అతిథులు క్రీడలను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వ ముతోపాటు,మానసిక ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు.అనంతరం ఎమ్మార్వో మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు, క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తున్న



పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. జెడ్పిటిసి జాదవ్ అశ్విని మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం కలుగుతుందని, క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు.బాలికలు దేనిలో తీసిపోరు అని,అన్నిట్లో రాణించ గలరని,పిల్లల్లో వున్న విజ్ఞానాన్ని బయటకు తీయడం శుభ పరిణామం అన్నారు.ప్రగతి లో క్రమ శిక్షణ,విద్య ,పండగలు అన్ని ఒక క్రమ పద్ధతిలో జరుగు తాయనీ, మన దగ్గర టాలెంట్ ఉంటే అవకాశాలు అవే వస్తాయని ఆమె అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణి.ప్రెస్ జేఏసీ అధ్యక్షుడు వాసరి రవి మాట్లాడుతూ క్రీడల వల్ల పిల్లలలో గెలవాలనే తపన పెరుగుతుందని అన్నారు. అనంతరం క్రీడల్లోని విజేతలకు మెడల్స్ తో పాటు విజేతలకు ట్రోఫీలను అందజేశారు. విద్యార్థినిలు ప్రదర్శించిన పిరమిడ్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్,పాఠశాల అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్,కౌన్సిలర్లు త్వరగా శ్రీధర్ రెడ్డి,కన్నాక మహేందర్,ప్రెస్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,ఉపాధ్యక్షుడు చింతకుంట సాయికుమార్,సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, జేఏసీ సభ్యుడు కిరణ్ రావు, గోపాల్ రెడ్డి,పాఠశాల పోషకులు,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పంట పొలాలను పరిశీలించిన ఎఈవోలు గ్రీష్మ, శ్రీలత

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని సండ్రాలపల్లి, తిర్మాలాపుర్, పూడూర్ గ్రామాలలో సోమవారం రోజు వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రీష్మ, శ్రీలత లు వరి పొలాలను పరిశీలించడం జరిగింది.ఈ సంధర్భంగా గ్రీష్మ, శ్రీలత, లు రైతులతో మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో మొగి పురుగు, అగ్గితెగులు లను గుర్తించడం జరిగింది. ప్రస్తుత పిలక దశలో నివారణ చేయకపోతే కోత టైం లో తెల్ల కంకులు, మెడ విరుపు వచ్చి దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది. కావున రైతులు ఎప్పటికప్పుడు నివారణ చర్యలు చేపట్టాలని తెలపడం జరిగినది. అగ్గితెగులు లోప%శీ% నివారణకు ట్రైసైక్లోజోలు120 గ్రాములు మొగి పురుగు నివారణ కు కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 400 గ్రాములు లేదా క్లోరంతినిలిప్రోల్ 60 మిల్లీ లీటర్,200 లీటర్ల నీటితో కలిపి స్ప్రే చేసుకోవాలని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎఈవోలు గడ్డమీది గ్రీష్మ,శ్రీలత మూడు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మరోసారి మోడీని గెలిపించుకుందాం

**సూర్య -కోరుట్ల**

రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మరోసారి ప్రధాని నరేంద్ర మోడీని గెలిపించుకుందామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి పిలుపునిచ్చారు సోమవారంనారి శక్తి వందన్ అభియాన్ లో బాగంగా పట్టణంలోని భీముని దుబ్బా 13 వార్డు లో జరిగిన సమావేషానికి జగిత్యాల జిల్లా ఇన్చార్జి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "కమలం తోనే మహిళల జోడీ - మరొక్కసారి ప్రధాని మోడీ " అని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో నారి శక్తి వంధన్ అభియాన్ కన్వీనర్ సుధవేనీ మహేష్, 143 బూత్ అధ్యక్షురాలు సుధవేనీ కీర్తన సీనియర్ నాయకులు రుద్రా శ్రీనివాస్, కస్తూరీ లక్ష్మి నారాయణ,చెట్లపెల్లి సాగర్, రాగంశెట్టి సాయి కృష్ణ, మరియు మండల నాయకులు గుగ్గిలా తుకారాం గౌడ్, పంచారి విజయ్,వెంకటరెడ్డి రాజు,కోరుట్ల 13 వవార్డ్ మహిళలు లత,సారిక, జ్యోతి,వర్షిత,దివ్య,సుగుణ, సుప్రజా, అరుణా తదితరులు పాల్గొన్నారు.

# కేపీఎల్ టోర్నీ విజేత సన్ రైజర్స్

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ టోర్నీ విజేత గా సన్ రైజర్స్ జట్టు నిలిచింది. సుమారు నెల రోజుల పాటు సాగిన కేపీఎల్ టోర్నీలో సోమవారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఫైనల్ లో సన్ రైజర్స్ జట్టు రాయల్ కింగ్స్ జట్టుతో తలపడింది. ఈ ఫైనల్ మ్యాచ్ లో సన్ రైజర్స్ విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన సన్ రైజర్స్ జట్టుకు ప్రైజ్ మనీ 70 వేల తో పాటు విన్నర్ ట్రోఫీని టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, కేపీఎల్ ఆర్గనైజర్లు మోయిజ్, షబ్బీర్ ,మోసిన్ ,కే సి ఏ గౌరవాధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ ,సలహాదారు బోయిని సత్యం లు కలిసి అందించారు. రన్నర్ అఫ్ గా నిలిచిన రాయల్ కింగ్స్ జట్టుకు 35వేల ప్రైజ్ మనీ అందించారు. ఈ సందర్భంగా టోర్నీ నిర్వాహకులు మాట్లాడుతూ కేపీఎల్ టోర్నీ విజయవంతానికి సహకరించిన ఫ్రాంచైజీ లకు స్పాన్సర్లుగా వ్యవహరించిన వ్యాపార సంస్థలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ కోణార్క సెల్ పాయింట్ నిర్వాహకులు మార్త శివకుమార్, సీనియర్ పిఏటి కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ ఎం ఏ భారీ, సలీం ఫారుకి, బాలరాజు, ఎండి రఫీ, అబూబకర్, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీలతో పేద ప్రజలకు భరోసా

**సూర్య ఎండపల్లి**

ఆరు గ్యారెంటీ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు భరోసా అందిస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం ఎండపల్లి లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనడానికి చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి ,గడ్డం వంశీ లు రాగా ఎండపల్లి ఎంపీటీసీ బషీర్ గ్రామ మహిళలు స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారెంటీ లలో ఇప్పటికే 4 గ్యారంటీలను అమలు చేసిందని, మిగిలిన గ్యారెంటీలను కూడా అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ ఎంపీటీసీ బషీర్, నాయకులు గొల్లపల్లి మల్లేశం, జాడి రాజేశం, మంతెన లక్ష్మణ్ కొమ్ము రాంబాబు, తోడేటి బాల్ లింగు, న్యాతరి మల్లేష్ మహిళలు, కాకా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పంట పోలాలకు సాగునీరు అందించాలి

**సూర్య, ఎండపల్లి**

మండలం లోని ముంజంపల్లి మారేడుపల్లి ఉండేడా గ్రామాలకు సంబంధించి ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు భూములకు నీరందకపోవడంతో పొట్ట కొచ్చిన పంట పొలాలు ఎండిపోతున్నాయి. వరి నాటిన తొలి దశ నుంచి ఎన్ని చీడపీడలేదురైనప్పటికీ వేలాది రూపాయలు తెగుళ్ల మందులు పురుగు మందులు పిచికారీ చేస్తూ గత మూడు నెలలుగా కంటికి రెప్పలా కాపాడుకున్న పొలాలు నెల రోజులు అయితే కోతకు రానుండగా కళ్ళముందే ఎండిపోతుండటంతో రైతుల పరిస్థితి దారుణంగా మారింది.ఇప్పటికైనా పంటపొలాలకు సాగు నీటిని విడుదల చేయించి ఆదుకోవాలని రైతులు వేడు కుంటున్నారు . ఈ కార్యక్రమం లో ఎర్రం రాజయ్య, లక్కకుల మనోహర్, బైరం మధు, చీమల శ్రీను, బొమ్మగాని కనకరాజు, సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి, రామాటింకి రామస్వామి, బెడ్డల పోచయ్య, కోట నర్సయ్య, రామటే%శీ%కి కుమార్,నస్పూరి సది, పందిళ్ల రాజిరెడ్డి, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి, కొమ్ము సంజీవ్,మల్యాల బాపయ్య, మ్యాన రాయమల్లు, బొమ్మగాని తిరుపతి, కోట మల్లేష్, రామాటింకి తిరుపతి, మాదాసు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ మాజీ సర్పంచ్ మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బెజ్జాల రాయమల్లు సోమవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆయన బాధపడు తున్నారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వెలబుచ్చారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు


**సూర్య ధర్మపురి:**

కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జువ్వాడి నర్సింగరావు కుమార్తె రితిమ రోహన్ ల రిసెప్షన్ కార్యక్రమం సోమవారం ధర్మపురిలోని శ్రీ లక్ష్మి నరసింహ గార్డెన్స్ లో జరుగగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే వివేక్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లి గ్రామానికి చెందిన ఆమిదాల భాగ్య (47) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తారుపల్లి గ్రామానికి చెందిన ఆమిదాల భాగ్య గత కొన్ని రోజుల నుండి అస్తమా వ్యాధితో బాధపడుతుండేది. ఆదివారం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఆస్తమా వ్యాధి రావడంతో భరించలేని భాగ్య పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించ గా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలు భర్త రామచందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఓంకార్ యాదవ్ వివరించారు. మృతురాలకు ఇద్దరు కుమారులు నరేష్, సురేష్ ఉన్నారు.



# శ్రీ సాంబశివ దేవస్థానం గోడ పత్రిక ఆవిష్కరణ

**సూర్య ధర్మపురి**

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల, గోవిందు పల్లె గ్రామాల ఉమ్మడి దేవాలయమైన శ్రీ సాంబశివుని ఆలయములో జరుగనున్న మహాశివరాత్రి ఉత్సవాల కార్యక్రమాల గోడ పత్రికను సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కసారపు రాజగౌడ్, వైస్ చైర్మన్ న్యాయవాది జాజాల రమేష్, కోశాధికారి శేర్ల రాజేశం, సలహాదారుడు పురంశెట్టి రాజయ్య, మాజీ చైర్మన్ కాశెట్టి మల్లేశం, ప్రచార కార్యదర్శి పురంశెట్టి సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు కాసరపు బాల గౌడ్, జాజాల రవీందర్, ఉడుత గంగారాం, చకినం వెంకటేశం, మెరుగు పరుశురాం, పైడి గంగారాం, మెడిశెట్టి లక్ష్మణ్, ఇరుగధిండ్ల వేణు, కోల రామన్న , తోట్ల రాజన్న, జంగిలి మహేష్ , సంపేట మల్లేశం, వేముల రమేష్, కసారపు సాంబయ్య, అక్కినపెల్లి శ్రీనివాస్, వేముల మల్లేశం, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు

# ప్రజా పాలన కేంద్రం ప్రారంభం

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల కేంద్రములో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ప్రజాపాలన సేవ కేంద్రాన్ని ఎంపీడీవో తీగల శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలు ప్రజాపాలన సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకటో తేదీనే వేతనాలు,పెన్షన్ల చెల్లింపు హర్షనీయం

**సూర్య జగిత్యాల టౌన్**

సూర్య జగిత్యాల రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులను అధిగమించి ఈ నెల ఒకటో తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు,పెన్షనర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆధ్వర్యంలో వేతనాలు,పెన్షన్లు అందించడం ఓ చరిత్ర గా పేర్కొంటూ తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.సోమవారం సంఘం కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా స్థాయి లో హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ,కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ 2022-2023,2023-2024 లో మొత్తం 24 నెలల్లో మొట్ట మొదటిసారిగా ఈ నెల ఒకటో తేదీనే జీతాలు,పెన్షన్లు ఇచ్చారన్నారు.



గతంలో కొన్ని నెలల్లో అయితే ఏకంగా 15 వ తేదీ వరకు కూడా అందలేదన్నారు. 2022 జులై లో 14న,2023 డిసెంబర్లో 15 వ తేదీన చెల్లింపును గుర్తు చేశారు.ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి ,మా టి.పి.సి.ఏ.రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్యలు ముఖ్యమంత్రి ,ఉపముఖ్యమంత్రిల దృష్టికి తేవడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.అలాగే పెండింగులో ఉన్న డి.ఏ.లను విడుదల చేయాలని, అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు ఉద్యోగులకు, పెన్షనర్లకు, జర్నలిస్టులకు అందించాలని,వైద్య ఖర్చుల రియంబర్స్ మెంట్ బిల్లులు త్వరితగతిన మంజూరుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వంను కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షులు వి.ప్రకాష్ రావు,ఎం.డి. యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,కొయ్యడ సత్యనారాయణ,మహిళా కార్యదర్శి బోబ్బాటి కరుణ,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, నాయకులు మధుసూదన్ రావు, ఎం.డి.యాకూబ్,నారాయణ,దేవేందర్ రావు, ప్రసాద్, నర్సయ్య, హానుమాండ్లు, పబ్బా శివానందం, రాజ్ మోహన్, కండ్లే గంగాదర్, దిండిగాల విట్టల్, కె.గంగారెడ్డి, కమల, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల నియోజకవర్గం లో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..

**సూర్య, మెట్ పల్లి టౌన్:**

పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ అర్బన్ హౌసింగ్ కాలనీ లో గ్రహజ్యోతి పథకాన్ని సోమవారం ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకం ఉద్దేశం మంచిదేనని దానిని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక కౌన్సిలర్ ఫర్జానా బేగం షాకీర్ సిద్ధికి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా నూట యాభై మంది లబ్ధిదారులు పాల్గొన్నట్లు తెలిపారు. అలాగె కోరుట్ల నియోజకవర్గంలో మొత్తం 93065 గృహ సర్వీసులకు గాను 47997 మంది అంటే సుమారు 52 శాతం గృహజ్యోతి పథకం కింద పొందనున్నారని, పట్టణ డీ.ఈ తిరుపతి తెలిపారు. ఇంకా నమోదు చేసుకొనని వారు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చేయించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుజాత, వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు, పట్టణ ఏడీ.ఈ.మనోహర్, ఏ.ఏ.వో శంకర్, ఏ.ఈ లు రవి, అమరేందర్, నవీన్, విద్యుత్ సిబ్బంది, స్పాట్ బిల్లర్లు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కరాటేలో కెపిఎస్ విద్యార్థుల ప్రభంజనం

**సూర్య,కోరుట్ల టౌన్.**



వేములవాడలో ఆదివారం నిర్వహించిన ఒకినోవా స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 4th తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్- 2024 యందు కోరుట్ల పబ్లిక్ స్కూల్కు చెందిన దాదాపు పది మంది విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాలలో గోల్డ్ , సిల్వర్ మరియు బ్రాంజ్ Medals సాధించడం జరిగింది. వీరిలో కెపిఎస్ విద్యార్థులు అక్షర, అనన్య, తేజస్వి ,మనోజ్ఞ మరియు శ్రీహిత గోల్డ్ మెడల్ సాధించగా వైష్ణవి ,వాగ్దేవి మరియు వర్ణిక, సిల్వర్ మెడల్ ను సాధించగా నిత్యప్రియశ్రీ బ్రాంజ్ మెడల్ ని సాధించడం జరిగింది KPS విద్యార్థులు ముఖ్యంగా అమ్మాయిలు తమ స్వీయ రక్షణకై కరాటే పట్ల ఆసక్తితో పాటు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమని మరియు ఘనత సాధించిన విద్యార్థులను స్కూల్ కరెస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ ,కెపిఎస్ కరాటే కోచ్ అల్లే రమేష్ మరియు అధ్యాపక బృందం అభినందించడం జరిగింది.

# ఆదర్శ పాఠశాలలో దరఖాస్తుల ఆహ్వానం.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆదర్శ పాఠశాలలో మార్చి 11 వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జే శ్రీనివాస్ తెలిపారు. ఆదర్శ పాఠశాలలో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు కాళీ ఉన్న సీట్ల ప్రవేశం కోసం ఈనెల 11 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.పెంచిన దరఖాస్తు సమయ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కలవచర్ల వాస్తవ్యులు గుండా సుధాకర్ వారి కూతుర్లు గుండా మౌనిక, గుండా మానస దాదాపు 35 వేల రూపాయల విలువగల స్కూల్ బ్యాగ్స్ ని వారి తండ్రి చేతుల మీదుగా విద్యార్థులకు అందచేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ వృత్తి రీత్యా విదేశాల్లో నివసిస్తూ ఉన్న సొంత ఊరు పై మమకారంతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం గొప్ప విషయమని, వారికి స్కూల్ యజమాన్యం ,పిల్లల తల్లిదండ్రుల తరపున మరియు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ చంద్రశేఖర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,గుండా శంకర్ లింగం, కొలిపాక సత్తయ్య, వీరబోయిన రాజమౌళి ,దొంతుల సురేష్,బుస కనకయ్య, అసం రాజు పింగిలి సుధాకర్ మరియు స్కూల్ సిబ్బంది సత్యనారాయణ,సుమలత, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయ వృత్తికి వన్నెతెచ్చిన జబ్బార్ ఖాన్.

**-ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పాత్రికేయ వృత్తికే వన్నె తెచ్చిన ఘనత సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ దక్కుతుందని రామగిరి ఎంపీపీ ఆ రెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ పాత్రికేయుడు జబ్బార్ ఖాన్ ఎంపీపీ తో పాటు ఎంపిడిఓ శైలజ రాణి, సిబ్బంది సన్మానించారు. జబ్బార్ కు ఇటీవల 2024 అవార్డును అకాడమీ వారు ఉత్తమ విలేకరిగా ఎంపిక చేసి మెమొంటో మరియు శాలువాతో సత్కరించి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేతులమీదుగా అలాగే ఆట మల్లేష్ జబర్దస్త్ వెంకీ మంకీ ల సమక్షంలో అవార్డు అందుకు శ్రేయోభిలాషులు ఆయనను సన్మానం చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా దేవక్క కొమురయ్య గౌడ్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పత్రిక రంగంలో ఉండి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సుపరిచితమైన వ్యక్తి ఖాన్ అని అన్నారు. అటువంటి వ్యక్తికి గౌరవప్రదమైన అవార్డు దక్కడం హర్షణీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శైలజ రాణి, జూనియర్ అసిస్టెంట్ లు కవిత, షరీఫ్ మియా, పంచాయతీ సెక్రటరీ రామ్మోహన్, వనిత ,ఉపాధి హామీ ఆపరేటర్లు సత్యనారాయణ, వెంకటేష్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ సుప్రియ, లక్ష్మణ్, మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రజలు పాల్గొన్నారు.



# ట్యాంక్ బండ్ పై శ్రీపాద విగ్రహం ఏర్పాటు పట్ల సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



హైదారాబాద్ లోని హుస్సేన్ సాగర్ ట్యాంక్ బండ్ పై మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు విగ్రహం ఏర్పాటు చేస్తామని రవీంద్ర భారతిలో 87వ శ్రీపాద జయంతి సందర్భంగా శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్ సీఎం రేవంత్ రెడ్డి కి, ఆయన మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీపాదరావు విగ్రహం ఏర్పాటుకు ప్రతిపాదించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, సిపిఐ నాయకులు చాడ వెంకటరెడ్డిలకు అభినందనలు తెలిపారు. స్వర్గీయ శ్రీపాదరావు జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వానికి విన్నవించిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణారావు , మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# మొబైల్ ఫోన్ పోతే...సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయండి

**-రామగిరి ఎస్.ఐ కట్రాప్ సందీప్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మొబైల్ ఫోన్ పోతే...సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని రామగిరి ఎస్.ఐ కట్రాప్ సందీప్ కుమార్ తెలిపారు. ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల లద్నాపూర్ గ్రామానికి చెందిన షేక్ జమీల్ దాదాపు 3 నెలల క్రితం వారి యొక్క మొబైల్ ఫోన్ పోయిందని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేశారని, నల్లూరి సతీష్ ఫోన్ పోయిందని ఫిర్యాదు చేయడం జరిగిందని వారి యొక్క మొబైల్ ఫోన్ లు (సాంసంగ్ ఫోను) సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. వెంటనే మొబైల్ ఫోన్ బాధితుని పిలిచి పోలీస్ స్టేషన్ లో అందజేయడం జరిగింది. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఎడల వెంటనే అట్టి వివరాలను సీఈఐఆర్ ఫోటోలో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అంతే కాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్ లో అందజేయగలరని ఎస్సై తెలిపారు.



# జాంబవ చక్రవర్తి చరిత్ర బావి తరాలకు అందిద్దాం.

**సూర్య-పెద్దపల్లి రూరల్**

జాంబవ చక్రవర్తి చరిత్ర భావి తరాలకు అందిద్దామని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ రామగుండం బ్రాంచ్ కార్యదర్శి దొమ్మటి సది తెలిపారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ లో మాదిగ శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జాంబవ చక్రవర్తి విగ్రహా స్థలాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా సది మాట్లాడుతూ పూర్వం డక్కలి వారు మాదిగ జాతి చరిత్రను తెలియజేస్తూ మాదిగల వద్ద అర్థించేవారని అన్నారు. జంబూ ద్వీపాన్ని జాంబవ చక్రవర్తి పరిపాలించాడని అలాంటి మహనీయుని విగ్రహాన్ని మాదిగ శక్తి ఆధ్వర్యంలో ప్రతిష్టించాలనుకోవడం గొప్ప శుభపరిణామం అన్నారు. జాంబవ చక్రవర్తి చరిత్రను మాదిగలకు తెలియజేయాలని కృషి చేస్తున్న మాదిగ శక్తి వ్యవస్థాపకులు బొంకూరి సురేందర్ సన్ని, జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవిలను అభినందించారు. ఆయన వెంట మాదిగ శక్తి జిల్లా కన్వీనర్ కల్లెపల్లి రవి, అందుగులపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు దామ సది, గౌడ సంఘం అధ్యక్షులు ఆరే కుమార్ గౌడ్, దామ నవీన్ ముదిరాజ్, మాదిగ శక్తి నాయకులు కల్లెపల్లి కిషోర్, కుమ్మరి శ్రీశైలం, చిన్న సదయ్య, కుమ్మరి సందీప్, మోదంపల్లి చిన్న అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య మేడిపల్లి**



బిమండలకేంద్రంలో సోమవారం రోజు భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భాంతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దత్తో పంత్ తెంగ్డి 1979,మార్చి4న రాజకీయాలకు అతీతంగా భారతీయ కిసాన్ సంఘ్ ను స్థాపించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో చేపురి విజయ్ భాస్కర్,రాజేందర్ రెడ్డి,బద్దం వినయ్ రెడ్డి,క్యాతం శ్రీనివాస్ రెడ్డి,చెలిమెల శంకర్,మేడిపల్లి మండల రైతులు పాల్గొన్నారు.